నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సంవత్సరాల పరిశోధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, పరమ హంస క్రియలను మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం ఎంత మొండి వ్యాధికైనగాని తక్షణమే బాధ నివారింపజేయుటయేగాక కొంతకాలము సేవించిన తరిగి చూపెట్టదు

కి బాటిలు 3-75, పోస్టేజి ప్రత్యేకం,

ఇండియన్ మెడిసన్‌హౌస్,

విజయవాడ - 2.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా దివి తాలూకా మంత్రిపాలెం గ్రామ పంచాయతీ ఏరియాలో 18 బజారులు మోటు చేయుటకు, 3 మరుగు దొడ్డు మరమ్మతు చేయుటకు, 1 చెరువు లేవలు మరమ్మతు చేయుటకు, 1 బావి తవ్వించుటకు, మొత్తం 22 పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు ప్రెసిడెంటు గారి ద్వారాగాని, వారి చే అధికారము పొందిన వారి చే గాని ది 5-3-62 సాయంత్రము 4 గంటలకు తీసికొనబడును. ఆ దేరోజు సాయంత్రము 4-30 గంటలకు టెండర్లు తెరువబడును. పైపనులకు ఎస్టిమేట్సు మొత్తం రు 8310/-- ధరావతు 415-00. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవలయును.

అదే రోజున సాయంత్రము పాత స్టాక్ పేపర్లు వేలము పాట పెట్టబడును.

ప్రసిడెంటు.

డి సి హెచ్. వి సుబ్రహ్మణ్యం

మంత్రిపాలెం గ్రామ పంచాయతీ,

ది 22-2-62.

టెండరు నోటీసు

మాచవరం పంచాయతి

28-2-62 వ తేదీ బుధవారం 4 గంటలకు ఈ దిగువ నుదహరించబడిన పనులకు మాచవరం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే సీలు వేసబడిన టెండర్లు తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 4½ గంటలకు హోశ్రేష్ఠులైన కాంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును డిపాజిటులేని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును

వివరము

1. మూడవ వరం, పోతాయిలంకోడు సెంటులతో మెయింటినెన్సు ఎస్టిమేటు రు 5000, డిపాజిట్టు రు 250.

2 కొలేరు అగ్రహారం రోడ్డు సెంటులతో మెయింటినెన్సు ఎస్టిమేటు రు 5000 డిపాజిట్టు రు. 250.

3. విలేజ్ కావిడి దగ్గరి నుండి గుత్తుల సుబ్రహ్మణ్యం యింటి వరకు సిలకాల్వ కిట్టంపై గ్రావెలు రోడ్డు ఫారమ్ చేయుటకు ఎస్టిమేటు రు. 5000, డిపాజిటు రు 250.

(సం) కె వి యస్. యస్.

బ్రాహ్మడు, బి. ఏ,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

మాచవరం ది 22-2-62.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు

చిప్ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనికి గోదావరి సెంట్రల్ డివిజను ఎగ్జిక్యూటివు ఇంజనీరు వారు ధవళేశ్వరంవారిచే సీలు టెండర్లు ది 8-4-62 సాయంకాలము 3 గంటలకు వారి ఆఫీసువద్ద తీసుకొనబడును.

(i) పనిపేరు: ఏనుగుపల్లి యేటి గట్టుకు R/R-6 సెలు వద్ద గోరింకలా డ్రయినుపై లాకు మరియు అవుట్ ఫాల్ స్లూయిసు కట్టుట.

(ii) ధరావత్తు సొమ్ము: రూ. 6,000/-

(iii) టెండరు ఫారం ఖరీదు: రూ. 10 20

(iv) కంట్రాక్టరు ఫారము: K2

(v) టెండరు ఫారం లభించు తేదీ 25-3-62

టెండరు ఫారములకొరకు దరఖాస్తులు గోదావరి సెంట్రల్ డివిజన్ మేనేజరువారికి ది 30-3-62 వ తారీఖు, అంతకు ముందుగాగాని చేరవలెను. టెండర్లు గోదావరి సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివు ఇంజనీరువారిచే 8-4-62 వ తేదీ సాయంకాలము 4 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమునగాని, వారి అనుమతి పొందిన ఏజంట్ల సమక్షమునగాని తెరవబడును.

టెండరు షెడ్యూలుకు రూ. 10 20 లోబడ్డము చెల్లించి షెడ్యూలు ఫారములు డివిజన్ ఆఫీసులో పొందవచ్చును ఈ సొమ్ము ఎటి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు

మాపరంటెండెంటు ఇంజనీయరు,

ధవళేశ్వరం సర్కిలు,

ధవళేశ్వరం, ది 17-2-62.

చిత్రజగత్తు

కళాకారుడు - వర్గసమస్య

పూర్వ వ్యవస్థలో అనేక వర్గాలుండేవి. మిత్రిమ ఆర్థిక తంత్రం కలిగి కొత్తగా శాస్త్రాలు పాతంత్ర్యమునుంచి బయటపడిన మనదేశం లాంటి దేశాలలో సమాజం అస్తవ్యస్తంగానూ, నిలువుగానూ కూడా విభాగింపబడి ఉంటుంది. ఒక్క క్షణం ఆలోచించండి - మన దేశానికి పాశ్చాత్యులు వచ్చినవాడు ఎన్నిగంటల విభిన్నతలున్నాయో, అన్నీ ఈనాడు ఉండటమేగాక వాటితో సాటుపాశ్చాత్యులు సృష్టించి అన్ని రకాల విధి జటిలాలూ ఉన్నాయి. అన్నీ కలిసి ఇంకా పిల్లలను పెడుతున్నాయేగాని ఉన్న గాడిగీతలు చెరిపోవటంలేదు - కమ్యూనిస్టు వర్గాలలో తప్ప (కుల వివక్షతలేకుండా, వర్గ వివక్షతలేకుండా బంధుత్వాలు కలవడమూ, మనుష్యులమధ్య సమైక్యత ఏర్పడటమూ కమ్యూనిస్టు సంస్కృతి గలవారిమధ్య చూశాను, మానవివాటిగనుంచి విన్నానుకూడా ఇటువంటి సంఘసంస్కరణకు కమ్యూనిస్టులే బరువడి పెట్టారని నేనను బ్రహ్మసమాజ సంస్కృతి ప్రభావం కారణంగానూ, గాంధీజీ ఉద్బోధనల ఫలితంగానూ ఇలాటి కలుపులు దేశంలో చాలా కలిగాయి. కాని ఆయా సంస్కృతులలో అవి అరి తీర్పం కాలేదని నాకిష్టాసం. ఇది నా అపోహ అయితే సంతోషిస్తాను).

నిర్దుష్టమైన బూర్జువా వ్యవస్థలో విస్పష్టమైన విడివిడిఇన కనిపిస్తుంది బూర్జువా సంస్కృతి మతిసంస్కృతినీ, జమీందారీ సంస్కృతినీ తుడిచిపెట్టి, కులవాళ్ళూ లేనివాళ్ళూ, మధ్యతరగతీ అనేవిమాత్రమేశాంతేటట్టుచేయాలట. ఎక్కువ తక్కువ కులాలూ, వంశాలూ ఉండవు "చద్దబ్రాహ్మణుడికన్న మంచి చెండాలుడు ఎక్కువా, తక్కువా?" "బ్రాహ్మణుడికి శూద్ర స్త్రీ వల్ల జన్మించిన సంతానం ఎక్కువా? క్షత్రియుడికి వైశ్య స్త్రీ వల్ల జన్మించిన సంతానం యెక్కువా?" "ఇటువంటి ప్రశ్నలకు అవకాశం ఉండదు. "కులమింటి కోత"కు తోలి విలువవుండదు.

ఇటువంటి బూర్జువా సంస్కృతి పారిశ్రామిక విప్లవంలో బాటు పాశ్చాత్య దేశాలలోనూ, స్వాతంత్ర్యంతోబాటు అమెరికాలోనూ కొంతకాలంసాగింది. కాని బూర్జువా వ్యవస్థలోని అంతస్సంఘర్షణలు తీవ్రమైన కొద్దీ బూర్జువా సంస్కృతి వెనకడుగు వేసి తాను జయించిన సంస్కృతుల అవశేషాలను ఆశ్రయించసాగింది.

"ఇండియాను జయించేవరకూ బ్రిటిషువారిలో కులతత్వం లేదు అని వామపాశ్చాత్య మిత్రుడొకడు అన్నాడు అమెరికాలో బూర్జువా సంస్కృతికి బానిసలు అడ్డువచ్చారు. బానిసలుగా ఉండిన నీగ్రోలు తక్కువ "వర్గం" కావటంతో అమెరికాలో ధనికులైన తెల్లవాళ్ళూ, ధనికులైన రంగుమనుషులూ, దరిద్రులైన తెల్లవాళ్ళూ, దరిద్రులైన రంగుమనుషులూ - కులగురుకులు ఏర్పడ్డాయి. అమెరికాలో ఫాసిజం ముదిరికొద్దీ ఇంగ్లీషువారూ, గ్రీకులూ, స్పానిష్‌వాళ్ళూ, తదితర శ్వేతవర్ణులూ మరోక తక్కువ తరతతివారి కింద మనకాసాగారు. ఆఫ్రికా ఆస్ట్రేలియా మొదలైన ఖండాలను ఆక్రమించిన శ్వేతజాతులు వాస్తు బూర్జువా సంస్కృతికి వెంటనాడే తిలోదకాలిచ్చి ఫాసిజం అవలంబించారు

ఇదంతా ఎందుకు తెడవవలసి వచ్చిందంటే నిజమైన బూర్జువా సంస్కృతి సమాజంలోని వర్గాలను అర్థికంగా మాత్రమే విభజించి వర్గ సంహిత్యానికి దారి చేస్తుంది. ఈ సంస్కృతి కూడా లేనిస్థితిలో ఆదివాసులైన వారు ఒక గొప్ప ధర్మాన్ని అనుష్ఠించుతున్నామనుకొని ఏ అస్పృశ్యత్వాన్నో వివాహం చేసుకున్నప్పటికీ వారి వివాహం సంఘం ఉక్కు పాదాల కిందపడి నలుగుతుంది ఆ వివాహం ఫలప్రదం కావటానికి తగినంత సామాజిక సంస్కృతీ, వాతావరణమూ లభించవు

అయితే ఎలాటి సంఘ వ్యవస్థలోకూడా భవిష్యత్తులో ఏర్పడవలసిన సంస్కృతికి తగిన బీజాలుపడే జాగాలుంటాయి. కనుక నే బూర్జువాలు నడిపించిన కాంట్రాసుక్షయంనుంచి కమ్యూనిస్టు కార్యకర్తలూ, సోషలిస్టు కార్యకర్తలూ కలుసుకడ్డాను కాంగ్రెసుబూర్జువా పార్టీగా మిగిలిపోక బూర్జువా వర్గీయులకు సోషలిజాన్ని ప్రధానం చేసి కమ్యూనిస్టులపైన కత్తిట్టింది సోషలిస్టులుకూడా ఈ "ప్రధానాన్ని" ఆమోదించలేదు. దొంగలుడ్డ ఆరు నెల్లకు కుక్కలు మొరిగినట్టుగా దేశంలో రాజగోపాలాచారి ప్రభృతులకు ఒక బూర్జువా పక్షం యొక్క ఆవశ్యకత తెలిసివచ్చింది కాని ఏం ప్రయోజనం? అప్పటికే ప్రపంచ చరిత్ర - ముఖ్యంగా సోవియట్ రష్యా చరిత్ర - పోషలిస్టు వ్యవస్థ ఉత్పత్తిని పనిపిల్లలకుకూడా తెలియజెప్పింది. ఎన్నో దానినుంచి రావటం తప్పనిసరి. అతను తనకు పరిచితమైన వర్గ వాతావరణాన్ని తన కళ్ళల్లో చిత్రించుకుంటం కూడా తప్పనిసరి. కాని అతని కళయొక్క ఆశయం చరిత్రగతికి, భావి సంస్కృతికి దోహదకారిగా ఉండటంకూడా తప్పనిసరే

ఇక్కడ కళాకారులు రకరకాల తప్పులతో వలసబట్టే అవకాశం ఉన్నది. వాటిని స్థూలంగా సూచిస్తాను. కళాకారుడు వ్యక్తిగతంగా అభ్యుదయవాది అయిఉండేనీ, అప్రయత్నంగా తన వర్గం మాసికి దుర్లక్షణాలను తన కళాసృష్టిలోకి తొంగిచూడనివ్వవచ్చు ఒకప్పుడు అతను గ్రామికవర్గంపై తనకుగల సానుభూతిని చూపటానికి ఆవర్గం పడేపాట్లను ఎదోనీ, దానికి సంబంధించినపాత్రలనుఆవాస్తవికంగా చిత్రించవచ్చు. ఇంతకంటే కూడా వెన్నపూసపాటు - గ్రామికులను వాడవంగా చిత్రిస్తుంటట్లు ఆత్మవంచన చేసుకుంటూ తనకు పరిచయం వున్న గ్రామికుల దౌర్బల్యాలను వర్గలక్షణాలక్రింద చిత్రించి, ఆ వర్గంలేని తెలంగాణలోని సత్యాన్ని మరుగుపరచవచ్చు వాస్తవం ఒక కళా ప్రమాణంకాదు - నిజమైన కళా ప్రమాణం వాస్తవికత.

ప్రజాకళలు అనే వాటిని గురించి ఒకప్పుడు తెర్జన భర్జనలు జరిగాయి. మన దేశంలో జనసామాన్యం అత్యధికులు స్వయంగా పుస్తకాలు చదివే వారికూడా ఎవరూ సామాన్య ప్రజలతో సంపుస్తకాలు కాదుకదా! పోలిటికుట్ అల్పంగా ఉండేవోట ప్రోలిటేరియన్ సాహిత్యం సృష్టికాదు. అభ్యుదయ కళల నివాసం వర్గాలకు అతీతమైన నివాసమే అయితే వర్గరహిత వ్యవస్థకు అగి దారి తీయాలి. వర్గ సమాజంలోని గుర్లక్షణాలను అరి తీవ్రంగా విమర్శించవలగాలి. ఆ విషయంలో ఉత్తమ కళలు పాక్షికంగాఉండాలి భవిష్యత్తు కేసి, భావి సంస్కృతికేసి, చరిత్రకేసి మొగ్గాలి.

కళాకారుడు తన కళకు ఆశయాలను తగిలించాలి గాని తన ఆశయాలకు కళలను తగిలించి తీరతానన్న పాత్రలనూ, వారి ప్రవర్తననూ కృత్రిమంగా తీయాలి చేయరాదు. అలా చేసుకుంటం తప్పుకాకపోతే మధ్యతరగతి సినిమా రచయితలు రాజులనూ, రాణులనూ, వారి మనస్తత్వాలనూ ఊహించటంకూడా ఒప్పే అవుతుంది!

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఈనాడు అటువంటి ఫాసిజమే కిరణ్యమయింది.

ఈ విషయాలు మనసులో ఉంచుకుని మంచి కళాకారుడివద్దకు వద్దాం. ఏ కాలంలోనైనా ఉత్తమ కళాకారుడు తన పూర్వ సంస్కృతి విడిచిన కకుబుసంగా ఉండేకన్న భవిష్యత్తుకు బీజంగా ఉండగోరుతాడు; నిన్న తిన్న తిండి తాలూకు త్రేన్పు తో తృప్తిపడకేపటిని గురించి కలలు కనగోరుతాడు; తన కళ ఎదుట ఉన్న సమాజంలో లేపుతుందనిదేగో, లేపుముగ్గతోడినే దేదో నిరూపించ గోరుతాడు.

ఇది కళాకారుడి కనీసధర్మమైతే అతనికి చరిత్రయొక్క అవసరాలూ, అనిశ్చితసంస్కృతియొక్క స్వభావమూ పూర్తిగా అవగాహనకావాలి. అప్పుడు అతను ఏ వర్గంనుంచి వచ్చిన వాడన్న సమస్యరాదు. కళాకారుడు సమాజంలో ఉండే వర్గాలలో ఏదో ఒక పుస్తకాలు కాదులేదు. పోలిటికుట్ అల్పంగా ఉండేవోట ప్రోలిటేరియన్ సాహిత్యం సృష్టికాదు. అభ్యుదయ కళల నివాసం వర్గాలకు అతీతమైన నివాసమే అయితే వర్గరహిత వ్యవస్థకు అగి దారి తీయాలి. వర్గ సమాజంలోని గుర్లక్షణాలను అరి తీవ్రంగా విమర్శించవలగాలి. ఆ విషయంలో ఉత్తమ కళలు పాక్షికంగాఉండాలి భవిష్యత్తు కేసి, భావి సంస్కృతికేసి, చరిత్రకేసి మొగ్గాలి.

కళాకారుడు తన కళకు ఆశయాలను తగిలించాలి గాని తన ఆశయాలకు కళలను తగిలించి తీరతానన్న పాత్రలనూ, వారి ప్రవర్తననూ కృత్రిమంగా తీయాలి చేయరాదు. అలా చేసుకుంటం తప్పుకాకపోతే మధ్యతరగతి సినిమా రచయితలు రాజులనూ, రాణులనూ, వారి మనస్తత్వాలనూ ఊహించటంకూడా ఒప్పే అవుతుంది!

సంస్కర్త వీరేశలింగం జన్మదినోత్సవం

ఏప్రిల్ 16 న రాష్ట్రమంతటా జరపాలని వీరేశలింగ స్మారకోత్సవాలకమిటీ విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 22

రాష్ట్రప్రభుత్వం శ్రీ పంతులక్ష్మయ్య అధ్యక్షతను నియమించిన "శ్రీ కందుకూరి వీరేశలింగంపంతులు స్మారకోత్సవ కమిటీ తమ నెల 15 న ఇక్కడ సమావేశమై క్రింతీర్మానాల్ని ఆమోదించింది:

1 వీరేశలింగం స్మారకోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 16 వ తేదీన రాజమండ్రిలో శ్రీ వీరేశలింగం 114 వ జన్మదినోత్సవం జరుగుతుంది. ఈ విషయంలో రాజమహేంద్రి మునిసిపాలిటీ సహకారాన్ని అర్థించాలని కమిటీ నిర్ణయించింది.

2. ఆరోజున స్మారకోత్సవాల నిర్వహణకై ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని, ఆ ఉపసంఘ అధ్యక్షుడు, కన్వీనర్, సభ్యులు గా ఈ క్రింది మహిళలూ, పెద్దలూ వుండాలని, ఈ ఉత్సవాల నిర్వహణకై ఉపసంఘంవద్ద రు. 500 లు కేటాయించాలని కమిటీ నిర్ణయించింది

ఉపసంఘ నిర్వాహక వర్గం: అధ్యక్షుడు: శ్రీ కె. నరసింహం, కన్వీనర్: పి. వెంకటాద్రి, సభ్యులు: శ్రీ ఆవుల సాంబశివరావు శ్రీమతి ఎ విజే లక్ష్మి, వీరేశలింగం హైస్కూల్ హెడ్ మాస్టర్, ప్రార్థన సమాజం కార్యదర్శి శ్రీ తల్లా ప్రగడ ప్రకాశరావు శ్రీ తారకం శ్రీ డి. యస్. రాజు, డా॥ ఎ సాగళ్ళరంగారావు

ఇప్పుడున్న వీరేశలింగం విగ్రహం స్థానే కొత్తవిగ్రహాన్ని ప్రతిష్ఠాపించాలని, ఏప్రిల్ 16 నాటికి ఈ పని పూర్తి కావాలని రాజమండ్రి మున్సిపాలిటీని కోరాలని కమిటీ నిర్ణయించింది.

ఏప్రిల్ 16వ తేదీన వీరేశలింగం జన్మదినోత్సవం జరపవలసిందిగా రాష్ట్రంలోని మున్సిపాలిటీలన్నిటికీ, ఇంకా ఇతర ప్రదర్శన సంస్థలకూ విజ్ఞప్తి చేయాలని కమిటీ నిర్ణయించింది.

వీరేశలింగ సంఘ సంస్కరణోద్యమాన్ని గూర్చి, ఆయన రచనలను గూర్చి ప్రసంగాలు ప్రచారం చేయవలసిందిగాను ఆయన ప్రహసనాలను, నాటకాలనుకొన్నిటినిప్రచారం చేయవలసిందిగాను హైదరాబాద్, విజయవాడ, మద్రాసు, ఢిల్లీ రేడియోకేంద్రాలవారిని కోరాలని నిశ్చయించబడింది.

కాశ్మీర్ లో ప్రతిపక్షాల వారి అరెస్టులు

జమ్ము, ఫిబ్రవరి 22

పూంచ్, రుండే మొదలగు ప్రాంతాల్లో వివిధ ప్రతిపక్షాలకు చెందిన 60 మంది కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారని ప్రజాపరిషత్తు కార్యాలయానికి వార్త అందింది

అరెసయిన వారిలో ప్రతిపక్షాలకు చెందిన పోలింగ్ ఏజెంటు కూడ ఉన్నారు.

మద్రాసులో గొప్ప పుస్తక ప్రదర్శన

మద్రాసు, ఫిబ్రవరి 22

దక్షిణ భారతదేశంలో ప్రప్రథమంగా "పుస్తకాల, కళాఖండాల ప్రదర్శన" పెద్ద ఎత్తున ఇక్కడ వారం రోజులపాటు ఏర్పాటు కానున్నది ఇది మార్చి 4 వ తేదీ నుండి ప్రారంభమవుతుంది.

ఈ ప్రదర్శనను దక్షిణ భారత పుస్తక ప్రచురణ సమితివారు విశాల ప్రాచ్య సంస్కృతి సంస్థలాంటి 21 జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహకారంతో ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనలో మూడు వేల గ్రంథాలకు పైగా ప్రదర్శింపబడతాయి. ఇందులో భారతీయ, విదేశీ గ్రంథాలుంటాయి అపురూపమైన కళాఖండాల ప్రదర్శన వుంటుంది. చిత్రాలు, శిల్పాలుకూడా ప్రదర్శింపబడ్డాయి. విద్యార్థులకు ప్రదర్శన ఉచితం; కాగా బయటివారి వద్ద మామూలు ఫీజు వసూలు చేస్తారు.

కుష్ఠు నివారణసంఘ కార్యదర్శికి పతకం

మద్రాసు, ఫిబ్రవరి 22

మద్రాసురాష్ట్ర "హింద్ కుష్ఠు నివారణసంఘ"కాళ గౌరవ కార్యదర్శి శ్రీ టి ఎల్. జగదీశన్‌కు కె రూసలంకు చెందిన సెయింట్ లాజరస్ రజత పతకాన్ని బహూకరించడానికి నిర్ణయం తీసుకున్నారు.

రక్తభూమి - సీరియల్

(3వ పేజీ తరువాయి)

ఇనలో పడిపోయాడు మంగులు మీద ముద్దాయి) ఎలాటి తప్పుడు కేసు బనాయించబడిందో పూహిస్తున్నకొద్దీ అతని యోచనలు గతంలోకి జారుకొని పోయాయి. మొదటినుంచీ భద్రయ్య యిలాగే అవస్థలు పెడుతున్నాడేమోనని జడ్జికి కూడా ద్రువపడిపోయింది. నేరాలు చేస్తూనే, నేరస్థులు వేరొకరిపై నేరారోపణచేసి దోషత్వాన్ని అంటకట్టడమనేది భద్రయ్యకు పనీపాటిప్రాయమని యిటే తలపోశాడు జడ్జి. వినా తాను దోషిని శిక్షించాలి, నిర్దోషిని రక్షించాలి అనే అతని విధి!

"దీన్నిబట్టి ముద్దాయి పూర్తిగా నిర్దోషి అని తేలింది. వితే దోషియని తప్పుకొన్న రామయ్య శిక్షార్హుడు." అంటూ అంగరి ముఖాలపేరూ జడ్జిగారు పట్టిపట్టి రికించాడు. భద్రయ్యవుక్కిపడ్డాడు రామయ్యకు శిక్ష పడటం తనకు సుతరాం యిష్టంలేదు ఏంచేసినా వాడు తన కుక్షిభుజం. అంచేత వాడికి శిక్ష పడకూడదు పడితే పథకం పూర్తిగా తారుమారౌతుంది

తన కేసు విరమించుకొన్నట్లుగా జడ్జిగారికి తెలియజెయ్యాలనీ, అలా చేస్తేనే వాణ్ణి తప్పించ వీలవుతుందనీ భద్రయ్య భావించాడు.

"క్షమించండి, మంగులుపై అపోహకొద్దీ కేసు పెట్టాను. రామయ్యని తెలీలా, దయచేసి కేసుకొట్టెయ్యండి."

జడ్జి ఆలోచనలో పడ్డాడు దోషి తనకుతానై వచ్చి ఒక నిరపరాధిని రక్షించడం శ్లాఘనీయం. అలాంటిదోషి తన వాదనటంచేత శిక్షపడకుండా కొట్టివేయడంలోనూ యి లో అంతో సబబుంది. అంచేత ఎవరినీ నొప్పించకుండా ఈ కేసు కొట్టివెయ్యడమే వుచితం.

"ఇంకేం మీకు మీరే సళ్యపడితీర్పు చెప్పుకున్నపుడు అందుకు నాకే అభ్యంతరమూలేదు. కానియిక ముందైనా యిలాటి కేసులు మా దృష్టికి తీసుకురా యత్నించండి." అంటూ జడ్జి వాళ్ళందరినీ, యథేచ్ఛగా వెళ్ళిపొమ్మన్నాడు. అందరూ వేలవేల కొచ్చారు రామయ్య ప్రబల శత్రువైనా తనపట్ల న్యాయాన్ని పలికించినందుకూ, ఆపదలో రక్షించినందుకూ, వాణ్ణి పలకరించి పూడ్చించాలనుకొన్నాడు తుంగులు కాని వాడు భద్రయ్యతో కలిసి వుండటంచేత దగ్గరికు కెళ్ళటం సమయోచితం కాదని వాక్కి తిగ్గాడు పాపా వాడు చేసినదానికి మనపాలిట్రతిజ్ఞత తెలపకుండా వుండలేక పోయాడు!

26

ఆవాటినుంచీ రత్తి భద్రయ్యయింటికే రావడ మానివేసింది. సారాయి కాచి దొంగసారాటుగా పలుగురికీ అమ్మడమ్మొదలెడుతున్నట్లు తాను ఆనోటా నోట విన్నాడు అలాంటిదానికి తనేం గుర్తుంటాడు? లోకంకు ఎంతమందిని చూస్తుంటో ఎంతమందిని పోల్చాలు కొట్టిస్తుందో ఎవరికి తెలుసు?

ఐనా రత్తి దక్కనిది! అందాల భరిణ! వంకలులేని పన్నెలచిన్నె! అలాంటిదాన్ని తినుచూడండి క్షణం వుండలేదు! పిలిస్తే పరిగెత్తి వచ్చేది! ముసిసవ్వలతో మోహించేది; కాగితవాలి రంభిలాకులికేది; ఇంకా, ఇంకా ఏమేమో చేసి మెయి మరచిపోయేది! అలాంటిదానినా తను బొమ్మని అవమానించేది? ఆకళేం మనిషి కెంతి అధోగతికి తీసుకెళుతుంది! ఎన్ని పెడత్రోవలను త్రొక్కిస్తుంది! ఇప్పుడిప్పుడే అతనికి తెలిసివస్తూంది.

ఏదేమైనా తాను రత్తితో మాట్లాడాలి! కాగలించి ముద్దాడాలి! అప్పుడే అతనికి ఆనందం! అప్పుడే ఆత్మసంతుష్టి! అందాకా ఆగలేదు!

వితే అది తన కంటపడేదెలాగు? రత్తిని కలుసుకోవటమే! వస్తుందేమో? నమ్మకం లేదు. కలుసుకోకుండా కొట్టివేసుకుంటూ వచ్చేం తంటే సుఖవైన ఆడది కాదు అంతగా స్థిరమైన ఆత్మ నిగ్రహం లేదు తన మీద విప్పుడు.

భద్రయ్య దాని ఇంటికి వెళ్ళడానికే సంకల్పించుకొన్నాడు కానీ అలా వెళ్ళడానికి తగిన 'మిష' కనిపించలేదు. అట్టుని ఆగిపోనూ లేదు, అలాగే నెమ్మదిగా బయలుదేరి వీధివెంటనే దానియింటివైపు పోతున్నాడు తీరా యింటికి దరిదాపు కొచ్చిన తర్వాతి దాని పెద్దకూతురు దరుగుమంతి ఎక్కడకో వెళ్ళు ఎదురుగా వచ్చింది.

"నమస్కారం దొరా."

"దన్నం. ఎక్కడికే? అడిగాడు

"కాకి పేరుగోరింటికి దొరా, వంటోస్తుత్తిగావుంది" భద్రయ్య దానివేపు తేరిచూశాడు నిజంగానే అది బొత్తిగా నలిగిపోయి వుంది. పొదుదుకుక్కలా సన్నబడిపోయింది! బహుశః కడుపు తుండిమా తిండిలేక పిల్లేనిదానిలా సొంతం ఎత్తుబడిపోయింది! దాని ముఖంలో కనిపించే అన్నికళీ రవయవాల్లో, ఎనిమియా లోగతత్వాలు ప్రకటించి పైకగుపిస్తున్నాయి.

"మరి బలమైన మందువాడుతున్నావటే?" అడిగాడు.

"యాం మొందో దొరా. అంతా ఆయనే మూసుకొంటుండాడు. మొందులు తెప్పియ్యాలని ఎప్పుడో యాదై రూపాయలడిగితే యింతివరకు టికాణాలేదు"

"అయ్యకు ఆజలేకపోయినా అమ్మకన్నా లేకపోతే ఎట్లాగే. మీ అమ్మ సారాయాము తుంటగా, దానివల్ల నన్నా కొద్దో గొప్పో రావచ్చునే?"

"యామోసుగో. అందరూ తాగితందనా లాడెళ్లోళ్లేకాని వొక్కరూ సమ్మడీ యిచ్చెల్లోళ్ళు లేరు."

"బానీలే నేనిస్తాను. నీకేం భయంలేదులేవే!" భద్రయ్య అభిమాన పూర్వకమైన నిష్ఠురపు నిళ్ళబంగా వున్నాడు తన 'ఇష' దీనికి నాపిన్నించి యిదరి మధ్యా తగిలి మాట కలిసేటు చెయ్యమని అడుగుదామనుకొన్నాడు అలా అడగితే యిది ఏమనుకొంటుందో అన్న భయమూ, బాధాతనకు లేదు తీరకూ, గతికి వున్న సంబంధం దీని కెప్పుణ్యంచో తెలుసు తెలిసినా ఎల్లినేమి అనలేదు కూడ. మాట వచ్చి తనతో మాట్లాడ్డం మానుకు లే తెలిసి చిన్నట్లు పెడుతుంది. అలా ఒకటి రెండుసార్లు పెట్టేందని తను విన్నాడు.

"అయితే యిక్కుండే దొరా, పుస్సె ముంటుంది, డబ్బిచ్చి మంచి మొందులు తెప్పించుకోవచ్చు." "ఇదేమి. ఒక పని చేసి పెట్టాలా? సరీ. నీకు తెలుసో తెలీదో మీ అమ్మ వాళ్ళో పలకటంలేదు?"

"నిజం?"

"అబద్ధం కాదే నామాట కాదంటే పోయి మీ అమ్మనే అడుగు వాళ్ళో యిలాంటివి ఎన్నో అవసరాలుంటాయి మాటంటేనే మూతివిరిచి ఎడ ముంగెడ ముంగెడ పెడతేఎట్లాగే! నువు కాస్త చెప్పవోమీ. నువు చెప్పితే అది తిప్పకుండా వాళ్ళకలుకు తుంది. ఈ ఒక్కసారి చెయ్ ఆడబ్బేమిటో యిచ్చేస్తా."

దమయంతి భద్రయ్యను వెంటబెట్టుకొని యింటి కొచ్చింది. భద్రయ్యను వాకిటినుంచి తనలోనికి వెళ్లింది. రత్తి యింట్లో సారాయిభిట్టే దగ్గరకొచ్చినవుంది. దమయంతి పిలిచింది రత్తిపిలుపునిని ఏమిటంది.

"నువు దొరతో పోట్లాడినారంటదేనిమ్మ" అడిగింది దమయంతి

"నేనేం పోట్లాడలా తీపి కేదైనా ఆడేనన్ను ఎల్లిపొమ్మని గంటేత్తి వొచ్చేశా."

"ఇష - 'ఆడు' అనకే. యిక్కడే వుండాడు వాకిట్లో!"

"ఆ?"

"ఆ! నువు పిలుత్తాకేమో అని ఎదురు చూస్తుండాడు. ఎల్లి పిలుసుకు రామ్మ."

రత్తి కాగుతున్న బట్టీ దించివేసింది. హడావిడిగా యింట్లోనే పిచ్చెత్తినట్లు తిరుగుతోవుంది. పట్టపగలు యిలా యింటికి రావటం దానికి భయమేసింది. అందులో సారాయి కాస్తున్నదాయెను. ఈసమయంగానూ వస్తే ఏమని భావిస్తాడోనని బెంబేలు పడింది.

"ఎందుకొచ్చేడు వొచ్చిన దార్నే ఎల్లమను!"

"ఎట్లాగే? నీతోపనుచెప్పేడు వొచ్చినోణ్ణి, పలకరిచ్చకుండా పొమ్మంటే బాగోదు ఎల్లి తీసుకురాయే లోనికి."

"నే నెల్లను కావలిత్తే ఎల్లి పిలుసుకో."

దమయంతి వాకిటివచ్చి వాకిట్లో నిల్చివున్న భద్రయ్యను లోనికి రమ్మని పిలిచేసింది భద్రయ్య వెళ్లేడు. కేటులోంచి విడు పదులు తీసి దమయంతికందించి యింకా దాన్ని కెళ్ళిపొమ్మని పైచేశాడు. అలాగే అది చప్పుడు కాకుండా వెళ్లిపోయింది.

భద్రయ్య కాల్చివున్న ఓ సులకు మంచంమీద కూర్చున్నాడు. రత్తి అంతా ఎడంలో నిట్టాడుగుంచ కానుకొని అటు దిరిగినిలబడివుంది దానిలోకదలిక లేదు.

"రత్తి!" భద్రయ్య మెల్లగా పిలచాడు పిన్నది. ఐనా పులకలేదు.పలకలేదు

"నిన్నే నే. అంత బెట్టుపరతే ఎట్లాగే బ్రతికేది. కావలసి కాళ్ళదగ్గిరకొచ్చేను ఇంకా పెడమొహం పెడితే ఎట్లాగే!

"ఓయబ్బో ఎంత పేమొచ్చి పెడింది. యిన్నాళికి గేపకు మొచ్చింద్రా మామాలు యీ రత్తి!"

"లేదే నాకెప్పుడూ జ్ఞాపకంలోనే వుంటావే! అతికే నిన్నేదో అనటంచేత నీ ఎదట పడ్డానికి ముఖంచెల్లటంలేదు."

"ఐతే యిప్పుడు చెల్లిందికామోసు!"

"అబ్బ ఇంకా దాన్నే పట్టుకు వేళ్ళాడకే! కేటట్టుంచి మళ్ళీ పనిలోకిరా! నువ్వు కనబడకపోతే నా కెట్లాగో వుంటుంది"

"పోనీలే యింకఆపాడింట్లో పాడమోసను. కాబట్టి నోట్లుయిక్కడికే వొస్తాడు."

"బొన్లే! ఇప్పుడొచ్చానుగా!"

భద్రయ్య చట్టునలేచి దానిదగ్గర కెళ్ళాడు. ఆవళంగా వాటేసుకొనబోయాడు. అది అంటలేదు. తప్పుకొని ఎడంగా వెళ్ళి నిలబడింది.

"దొరా యిప్పుడే పకళికాలాడ్డు.

"ఎవురన్నానూత్తే శింపలూడకోడదారు"

"వొచ్చిందే దీనికి. రత్తి ఏది ఒక్కసారి నీ కోమలమైన చెక్కిళ్లుముద్దాడనీ! ఈ...రా...చెదిరిపోకు... భద్రయ్య ప్రయత్నపడి దాన్ని పట్టుకొన్నాడు. కళ్ళకింతా విని యోగించి దాని శరీరాన్ని పువ్వులా నలిపివేశాడు. అంతలోనే కాలుపలనుంచి రామయ్య జేసిన కేకవినబడి గతితత్తరబడి భద్రయ్యను విడిపించుకొంది.

"దొరా-అదు వొచ్చేదు. ఎట్టాదారి అమూలనొంవో. సాపడ్డు పెడతా."

"ఛీ ఛీ అది నాపనికాదే."

"మరేం శెయ్యను సెప్పండి దొరా, ఆ డొక్కి పొగరుబోతు. పేణం తీత్తాడు అంటూనే చెట్టున దానికేద